# టీఎస్‌పీఎస్సీ - గ్రూప్ II
## పేపర్ - I
## జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్
## మోడల్ పేపర్

**సమయం: 150 నిమిషాలు** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** 2015 అక్టోబరు 16న సుప్రీంకోర్టు కొట్టివేసిన జాతీయ న్యాయ నియామక కమిషన్ (ఎన్‌జేఏసీ) చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

ఎ) 2015 జనవరి 13 బి) 2015 ఫిబ్రవరి 13 సి) 2015 మార్చి 13 డి) 2015 ఏప్రిల్ 13

**2.** సమాచార హక్కు చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

ఎ) 2003 బి) 2005 సి) 2007 డి) 2009

**3.** తెలంగాణ జల విధానం ముసాయిదా ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల మొత్తం గోదావరి పరివాహక ప్రాంతం... తెలంగాణ రాష్ట్రంలో ఎంత శాతం ఉంది?

ఎ) 49% బి) 59% సి) 69% డి) 79%

**4.** తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు గ్రామజ్యోతి కార్యక్రమం కింద వచ్చే నాలుగేళ్లలో ఎంత మొత్తాన్ని ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది?

ఎ) రూ. 25,000 కోట్లు బి) రూ. 50,000 కోట్లు సి) రూ. 75,000 కోట్లు డి) రూ. లక్ష కోట్లు

**5.** దేశంలోనే మొదటిగా తెలంగాణలోని ఏ నగరంలో 2015, అక్టోబరు 18న 'హృదయ్' పథకాన్ని ప్రారంభించారు?

ఎ) వరంగల్ బి) కరీంనగర్ సి) హైదరాబాద్ డి) నల్గొండ

**6.** దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం తన సహాయకుడు సృజన్‌పాల్ సింగ్‌తో కలిసి రచించిన చివరి పుస్తకాన్ని గుర్తించండి.

ఎ) ఇండియా 2020: ఏ న్యూ విజన్ ఫర్ న్యూ మిలీనియం

బి) అడ్వాంటేజ్ ఇండియా: ఫ్రమ్ ఛాలెంజ్ టు ఆపర్చ్యునిటీ

సి) ఇండియా గోల్: టువార్డ్స్ న్యూ మిలీనియం

డి) ఇండియా అండ్ వరల్డ్: జర్నీ టు డెవలప్‌మెంట్

**7.** 'డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ – 2015' విజేత ఎవరు?

ఎ) పి.వి.సింధు, భారత్ బి) సైనా నెహ్వాల్, భారత్

సి) లీ జురుయ్, చైనా డి) కరోలినా మరిన్, స్పెయిన్

**8.** మనీష్ సిసోడియా ఏ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి?

ఎ) ఉత్తర్‌ప్రదేశ్ బి) కర్ణాటక సి) గుజరాత్ డి) ఢిల్లీ

**9.** తెలంగాణలో వెనుకబడిన తరగతులవారికి సంక్షేమ పథకాలు, బోధనా రుసుములు, ఉపకార వేతనాలకు వార్షిక ఆదాయ పరిమితిని ప్రభుత్వం ఎంతకు పెంచింది?

ఎ) గ్రామాల్లో రూ. 60 వేల నుంచి రూ. 1. 50 లక్షలకు, పట్టణ ప్రాంతాల్లో రూ. 75 వేల నుంచి రూ. 2లక్షలు

బి) గ్రామాల్లో రూ. 60 వేల నుంచి రూ. 75 వేలకు, పట్టణ ప్రాంతాల్లో రూ. 75 వేల నుంచి రూ. 90 వేలు.

సి) గ్రామాల్లో రూ. 60 వేల నుంచి రూ. 80 వేలకు, పట్టణ ప్రాంతాల్లో రూ. 75 వేల నుంచి రూ. లక్ష

డి) గ్రామాల్లో రూ. 60 వేల నుంచి రూ. లక్షకు, పట్టణ ప్రాంతాల్లో రూ. 75 వేల నుంచి రూ. 1. 25 లక్షలు

**10.** తెలంగాణ జల విధానం ముసాయిదా ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల మొత్తం కృష్ణా పరివాహక ప్రాంతంలో తెలంగాణలో ఎంత శాతం ఉంది?

ఎ) 48. 5% బి) 58. 5% సి) 68. 5% డి) 78. 5%

**11.** అత్యవసర వైద్య సేవలు, పరిశోధన సంస్థ (ఈఎంఆర్ఐ) ఇటీవల వెల్లడించిన గణాంకాల ప్రకారం 2014 ఏప్రిల్ నుంచి 2015 మార్చి వరకు తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ, రాష్ట్ర రహదారులపై మొత్తం ఎన్ని రోడ్డు ప్రమాదాలు జరిగాయి?

ఎ) 35,444 బి) 45,444 సి) 55,444 డి) 65,444

**12.** 'తంగేడు వనం' పుస్తకాన్ని రచించిన తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకుడు?

ఎ) మామిడి హరికృష్ణ బి) గుమ్మడి రాజశేఖర్

సి) కాటూరి ప్రతాప్ రెడ్డి డి) జవ్వాజి మోహన్‌రావు

**13.** టెస్టు క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ సాధించిన ఏకైక భారత క్రికెటర్?

ఎ) సచిన్ టెండూల్కర్ బి) రాహుల్ ద్రావిడ్ సి) రోహిత్ శర్మ డి) వీరేంద్ర సెహ్వాగ్

**14.** ఉగ్రవాదం, అంతర్జాతీయ నేరాల కట్టడి అంశాల్లో పరస్పర సహకారానికి భారత్ 2015 అక్టోబరులో ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంది?

ఎ) శ్రీలంక బి) నేపాల్ సి) మాల్దీవులు డి) భూటాన్

**15.** దాద్రీ ఘటన నేపథ్యంలో వార్తల్లోకి వచ్చిన బిసారా గ్రామం ఏ రాష్ట్రంలో ఉంది?

ఎ) మహారాష్ట్ర బి) ఉత్తర్‌ప్రదేశ్ సి) గుజరాత్ డి) మధ్యప్రదేశ్

**16.** గూగుల్ సైన్స్ ఫెయిర్‌లో రెండుసార్లు ఫైనల్స్‌కు చేరుకుని రికార్డు సృష్టించిన భారత అమెరికన్ విద్యార్థిని గుర్తించండి.

ఎ) ప్రణవ్ శివకుమార్ బి) రవీంద్ర కిరణ్ బాబు

సి) కృష్ణ కిషోర్ వర్మ డి) సూర్యశేఖర శక్తివేల్

**17.** డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో భాగంగా 2015–16లో మొత్తం ఎన్ని ఇళ్లను నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది?

ఎ) 30,000 బి) 40,000 సి) 50,000 డి) 60,000

**18.** తెలంగాణలో 'అలయ్ బలయ్' కార్యక్రమాన్ని ఏ పండగ సందర్భంగా నిర్వహిస్తారు?

ఎ) వినాయక చవితి బి) దీపావళి సి) దసరా డి) సంక్రాంతి

**19.** 2015 సెప్టెంబరులో ఐరాస జనరల్ అసెంబ్లీలో ఇంగ్లిష్‌లో ప్రసంగించినందుకు ఇటీవల ఏ దేశ ప్రధాని ఆ దేశ కోర్టు ధిక్కరణ కేసును ఎదుర్కొన్నారు?

ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్ సి) శ్రీలంక డి) నేపాల్

**20.** ఏ దేశానికి చెందిన అధ్యక్షుడి (అబ్దుల్లా యామిన్)పై 2015 సెప్టెంబరులో హత్యాయత్నం జరిగింది?

ఎ) మాల్దీవులు బి) బంగ్లాదేశ్ సి) మయన్మార్ డి) ఇండోనేషియా

**21.** 2015 అక్టోబరు 24న ఐరాస ఎన్నో వార్షికోత్సవం జరిగింది?

ఎ) 50 బి) 55 సి) 60 డి) 70

**22.** తెలంగాణలో అమృత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన 11 నగరాల్లో లేనివాటిని గుర్తించండి.

ఎ) వరంగల్, మహబూబ్‌నగర్, సూర్యాపేట, మిర్యాలగూడ

బి) ఖమ్మం, ఆదిలాబాద్, నల్గొండ, నిజామాబాద్

సి) సిద్ధిపేట, జగిత్యాల, సికింద్రాబాద్

డి) కరీంనగర్, రామగుండం, హైదరాబాద్

**23.** 2015 అక్టోబరులో ఈశాన్య అఫ్గానిస్థాన్‌లోని జర్మ్ ప్రాంతంలో సంభవించిన భారీ భూకంపం రిక్టర్ స్కేలుపై ఎంతగా నమోదైంది?

ఎ) 6.5 బి) 7.0 సి) 7.5 డి) 8.0

**24.** 2015 అక్టోబరులో జిమ్మి మోరల్స్ ఏ దేశాధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించారు?

ఎ) లాత్వియా బి) గ్వాటెమాలా సి) లిథువేనియా డి) డెన్మార్క్

**25.** ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'ఈదీ ఫౌండేషన్' ఏ దేశానికి చెందింది?

ఎ) పాకిస్థాన్ బి) మలేసియా సి) ఇండోనేషియా డి) శ్రీలంక

**26.** ప్రపంచంలోనే అత్యధికంగా పసిడిని వినియోగిస్తున్న దేశంగా ఇటీవల వార్తల్లో నిలిచిన దేశం?

ఎ) చైనా బి) భారత్ సి) అమెరికా డి) జపాన్

**27.** 8వ జాతీయ విత్తన కాంగ్రెస్‌ను ఇటీవల ఏ నగరంలో నిర్వహించారు?

ఎ) దిల్లీ బి) బెంగళూరు సి) చెన్నై డి) హైదరాబాద్

**28.** వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో ఇటీవల ఏ రెండు దేశాలకు చెందిన నౌకాదళాల మధ్య తొలిసారిగా ఉద్రిక్తత ఏర్పడింది?

ఎ) చైనా – భారత్ బి) చైనా – అమెరికా సి) చైనా – రష్యా డి) చైనా – జపాన్

**29.** 2015 అక్టోబరు 27న తెలంగాణ ప్రభుత్వం ఏ జిల్లాలోని జోడేఘాట్‌లో కొమరం భీమ్ 75వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించింది?

ఎ) ఆదిలాబాద్ బి) మెదక్ సి) కరీంనగర్ డి) వరంగల్

**30.** ఏ దేశానికి చెందిన టెస్లా మోటార్స్ ఇటీవల విద్యుత్‌తో నడిచే 'టెస్లాఎక్స్' అనే అత్యాధునిక కారును రూపొందించింది?

ఎ) అమెరికా బి) ఇంగ్లండ్ సి) జపాన్ డి) మయన్మార్

**31.** 2015 అక్టోబరులో విద్యాదేవి భండారీ ఏ దేశాధ్యక్షురాలుగా ఎన్నికయ్యారు?

ఎ) శ్రీలంక బి) నేపాల్ సి) భూటాన్ డి) మయన్మార్

**32.** ప్రపంచ బ్యాంకు రూపొందించిన వ్యాపార సానుకూల దేశాల జాబితా 'డూయింగ్ బిజినెస్ 2016'లో భారత్ స్థానం?

ఎ) 110 బి) 120 సి) 130 డి) 140

**33.** 2015 అక్టోబరులో ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు, సీఈఓ మార్క్ జుకర్ బర్గ్ భారత్‌లో పర్యటించారు. ఈ హోదాలో ఆయన భారత్‌లో పర్యటించడం ఇది ఎన్నోసారి?

ఎ) మొదటిసారి బి) రెండోసారి సి) మూడోసారి డి) నాలుగోసారి

**34.** దశాబ్దాలుగా అమల్లో ఉన్న వివాదాస్పద 'ఒకే చిన్నారి' విధానానికి ఇటీవల ఏ దేశం స్వస్తి పలికింది?

ఎ) అమెరికా బి) జపాన్ సి) రష్యా డి) చైనా

**35.** ప్రతిష్ఠాత్మక 'సఖరోవ్ మానవహక్కుల పురస్కారం – 2015'ను ఐరోపా పార్లమెంట్ ఇటీవల ఎవరికి ప్రకటించింది?

ఎ) ఎన్సాఫ్ హైదర్, టర్కీ
బి) జలాల్ మహ్మద్ బుర్హాన్, ఈజిప్ట్
సి) యూనిస్ ఖాదిర్, పాకిస్థాన్
డి) రైఫ్ బదావీ, సౌదీ అరేబియా

**36.** ఐరాస ప్రధాన కార్యదర్శి బాన్‌కీమూన్ ఏ దేశస్థుడు?

ఎ) దక్షిణ కొరియా బి) ఉత్తర కొరియా సి) ఇండోనేషియా డి) ఈజిప్ట్

**37.** 2015 – 16 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో వాణిజ్య పన్నుల వృద్ధిలో తెలంగాణ వృద్ధిరేటు?

ఎ) 12.27% బి) 18.03% సి) 19.35% డి) 10.40%

**38.** కింది ఏ రాష్ట్రంలోని కరవు ప్రాంతాల్లో గ్రామీణ ఉపాధి హామీ పథక పనిదినాల్ని 150 రోజులకు పెంచాలని ఇటీవల కేంద్రం నిర్ణయించింది?

ఎ) తెలంగాణ బి) ఆంధ్రప్రదేశ్ సి) కర్ణాటక డి) అన్నీ

**39.** ప్రముఖ దౌత్యవేత్త నవతేజ్‌సింగ్ శర్ణ ఇటీవల ఏ దేశంలో భారత తదుపరి హైకమిషనర్‌గా నియమితులయ్యారు?

ఎ) బ్రిటన్ బి) ఆస్ట్రేలియా సి) చైనా డి) జపాన్

**40.** దేశంలో మొదటి, ఆసియా ఖండంలో రెండో పొడవైన వ్యక్తిగా గుర్తింపు పొందిన పొడగరి గట్టయ్య ఇటీవల హైదరాబాద్‌లో మరణించారు. ఈయన ఏ జిల్లాకు చెందినవారు?

ఎ) కరీంనగర్ బి) వరంగల్ సి) నల్గొండ డి) మహబూబ్‌నగర్

**41.** ఇస్రో ఉపగ్రహాల సాయంతో తీసిన భూమికి సంబంధించిన ఛాయాచిత్రాల సమాచారాన్ని ఏ పేరుతో పిలుస్తారు?

ఎ) గగన్ బి) భువన్ సి) నిర్మాణ్ డి) రక్షణ్

**42.** కైగా అణు విద్యుత్ కేంద్రం ఏ రాష్ట్రంలో ఉంది?

ఎ) తమిళనాడు బి) మహారాష్ట్ర సి) ఉత్తర్‌ప్రదేశ్ డి) కర్ణాటక

**43.** 'నేషనల్ యాక్షన్ ప్లాన్ ఆన్ క్లైమేట్ ఛేంజ్'లో భాగంగా భారత్ కిందివాటిలో వేటిని ఏర్పరచింది?

ఎ) నేషనల్ సోలార్ మిషన్
బి) నేషనల్ వాటర్ మిషన్
సి) నేషనల్ మిషన్ ఫర్ గ్రీన్ ఇండియా
డి) పైవన్నీ

**44.** భారత్ ఇటీవల దేన్ని జాతీయ వారసత్వ జంతువుగా గుర్తించి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది?

ఎ) ఏనుగు బి) పులి సి) చిరుత డి) చింపాంజీ

**45.** సజీవులు, నిర్జీవులకు వంతెన లాంటివని వేటిని పిలుస్తారు?

ఎ) శిలీంధ్రాలు బి) శైవలాలు సి) వైరస్‌లు డి) బ్యాక్టీరియా

**46.** క్షీరదాలు, మానవుడిలో ఏర్పడే ముఖ్య నత్రజని సంబంధిత విసర్జక పదార్థమేది?

ఎ) యూరిక్ ఆమ్లం బి) యూరియా సి) అమ్మోనియా డి) గ్వానైన్

**47.** ఆహారంలో ఇనుము లోపిస్తే (హిమోగ్లోబిన్ తగినంత లేకపోతే) దేనికి దారితీస్తుంది?

ఎ) రక్తహీనత బి) రికెట్స్ సి) టెటాని డి) ఆస్టియోమలాసియా

**48.** మానవుడిలో లేని లాలాజల గ్రంథి ఏది?

ఎ) పెరోటిడ్ బి) అధోజిహ్వాక సి) అధోజంబిక డి) ఇన్‌ఫ్రా ఆర్బిటాల్

**49.** ఆక్సిజన్ రవాణాను దెబ్బతీయడం ద్వారా ఏ వాయువు విషతుల్యం అవుతుంది?

ఎ) కార్బన్ డై ఆక్సైడ్
బి) కార్బన్ మోనాక్సైడ్
సి) సల్ఫర్ డై ఆక్సైడ్
డి) నైట్రోజన్ ఆక్సైడ్

50. జీవ పరిణామంలో క్షీరదాలు వేటి నుంచి ఉద్భవించాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు?

ఎ) పక్షులు బి) ఉభయజీవులు సి) సరీసృపాలు డి) మొలస్కా జీవులు

51. రక్తంలోని గ్లూకోజ్ పరిమాణాన్ని పెంచే హైపర్ గ్లైసిమిక్ హార్మోన్ ఏది?

ఎ) గ్లూకాగాన్ బి) ఇన్సులిన్ సి) అడ్రినలిన్ డి) పారాథార్మోన్

52. ఏ హార్మోన్ ఎక్కువగా స్రవించడం వల్ల పెద్దవారిలో 'ఆక్రోమెగాలి' అనే వ్యాధి వస్తుంది?

ఎ) వాసోప్రెస్సిన్ బి) ఇన్సులిన్ సి) థైరాక్సిన్ డి) పెరుగుదల హార్మోన్

53. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?

ఎ) సూరత్ బి) న్యూఢిల్లీ సి) కటక్ డి) హైదరాబాద్

54. మొదటి భారత విపత్తు నిర్వహణ కాంగ్రెస్ ప్రారంభమైన రోజు?

ఎ) 2006, అక్టోబరు 29 బి) 2007, డిసెంబరు 30

సి) 2006, అక్టోబరు 25 డి) 2006, నవంబరు 29

55. 'విపత్తు (డిజాస్టర్)' అనే పదాన్ని ఏ భాష నుంచి గ్రహించారు?

ఎ) ఫ్రెంచ్ బి) అరబిక్ సి) గ్రీకు డి) లాటిన్

56. 1999లో కె.సి.పంత్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీ దేశంలో ఎన్ని రకాల విపత్తులు రావడానికి అవకాశం ఉందని గుర్తించింది?

ఎ) 25 బి) 31 సి) 42 డి) 50

57. శీతోష్ణస్థితి మార్పుల అధ్యయనం కోసం 'ఇంటర్ గవర్నమెంట్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్(ఐపీసీసీ)' ఏర్పాటైన సంవత్సరం?

ఎ) 1990 బి) 1988 సి) 1995 డి) 1997

58. 'బలియాపాల్' ఉద్యమం దేనికి సంబంధించింది?

ఎ) వృక్షాల సంరక్షణకు

బి) భారీ ఆనకట్టలకు వ్యతిరేకంగా

సి) తమ భూభాగంలో క్షిపణుల పరీక్షకు వ్యతిరేకంగా

డి) పర్యావరణ మార్పులకు వ్యతిరేకంగా

59. 'ప్రపంచ ధరిత్రీ దినోత్సవం'ను ఎప్పుడు జరుపుకుంటారు?

ఎ) 22 ఏప్రిల్ బి) 5 జూన్ సి) 21 మార్చి డి) 16 సెప్టెంబరు

60. భారత్ ఏ అణురియాక్టర్‌ను కెనడా సహకారంతో నిర్మించింది?

ఎ) తారాపూర్ మొదటి రియాక్టర్

బి) కుడంకుళం మొదటి రియాక్టర్

సి) రాజస్థాన్ అటామిక్ పవర్ స్టేషన్ మొదటి రియాక్టర్

డి) కైగా పవర్ స్టేషన్ మొదటి రియాక్టర్

61. ఖుద్రేముఖ్ టైగర్ ప్రాజెక్టు కింది ఏ రాష్ట్రంలో ఉంది?

ఎ) మహారాష్ట్ర బి) కర్ణాటక సి) తమిళనాడు డి) మధ్యప్రదేశ్

62. అటవీ నేలల ప్రాంతీయ పరిశోధనా కేంద్రం ఎక్కడ ఉంది?

ఎ) జోధ్‌పూర్ బి) అన్నవరం సి) లఖ్‌నవూ డి) ఉదక మండలం

63. శివసముద్రం జలపాతం కింది ఏ నదిపై ఉంది?

ఎ) కావేరి  బి) వంశధార  సి) నాగావళి  డి) కృష్ణా

64. మనదేశంలో బంగాళాఖాతం, అరేబియా సముద్రాలు ఎక్కడ కలుసుకుంటున్నాయి?

ఎ) కొచ్చిన్  బి) కన్యాకుమారి  సి) వేలూరు  డి) కడలూరు

65. హిమాలయాల్లో 'ఫైవ్ ట్రెజరర్స్ ఆఫ్ స్నో (Five Treasurers of Snow)' అని కింది ఏ శిఖరాన్ని పిలుస్తారు?

ఎ) ఎవరెస్ట్  బి) కాంచన్‌జంగ  సి) గాడ్విన్ ఆస్టిన్  డి) నంగప్రభాత్

66. భారతదేశంలో కింది ఏ రకమైన నీటిపారుదల సౌకర్యాలు ఎక్కువగా వాడుకలో ఉన్నాయి?

ఎ) కాలువలు  బి) బావులు  సి) చెరువులు  డి) సరస్సులు

67. భారతదేశంలో మొదటి టైగర్ ప్రాజెక్టును ఎక్కడ స్థాపించారు?

ఎ) చంద్రప్రభ నేషనల్ పార్క్  బి) జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్

సి) కాజీరంగా నేషనల్ పార్క్  డి) ఘనా నేషనల్ పార్క్

68. మనదేశంలో అతి తక్కువ అడవుల విస్తీర్ణమున్న రాష్ట్రం ఏది?

ఎ) పంజాబ్  బి) హరియాణా  సి) ఒడిశా  డి) కేరళ

69. లోమీ నేల కింది ఏ నేలల కలయిక వల్ల ఏర్పడుతుంది?

ఎ) ఒండ్రు, బంకమట్టి, ఎర్రమట్టి  బి) ఒండ్రు, బంకమట్టి, ఇసుక

సి) బంకమట్టి, ఇసుక, నల్లమట్టి  డి) నల్లమట్టి, ఎర్రమట్టి, ఇసుక

70. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ ప్రాజెక్టులలో కింది ఏ ప్రాజెక్టు లేదు?

ఎ) కోనార్ ప్రాజెక్టు  బి) తిలయ సాగర్  సి) రిహండ్ ప్రాజెక్టు  డి) పంచట్ ప్రాజెక్టు

71. ఆదిలాబాద్ జిల్లాలోనే పుట్టి అక్కడి (ఆదిలాబాద్) గోదావరి నదిలోనే కలిసే నది ఏది?

ఎ) పెనుగంగ  బి) వైనగంగ  సి) కడెం  డి) పెద్దవాగు

72. తెలంగాణ పీఠభూమి ఎటువైపు వాలి ఉంది?

ఎ) తూర్పు  బి) ఆగ్నేయం  సి) పశ్చిమం  డి) ఉత్తరం

73. మహారత్న కంపెనీల్లో ఒకటిగా ఉండి, తెలంగాణలో పనిచేస్తున్న పరిశ్రమ ఏది?

ఎ) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (BEL)  బి) భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (BHEL)

సి) హిందుస్థాన్ కేబుల్ లిమిటెడ్ (HCL)  డి) హిందుస్థాన్ ఎరోనాటికల్ లిమిటెడ్ (HAL)

74. ఖమ్మం జిల్లా మణుగూరు మండలంలో శంకుస్థాపన చేసిన థర్మల్ పవర్ స్టేషన్ ఏది?

ఎ) సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం  బి) బద్రాది థర్మల్ విద్యుత్ కేంద్రం

సి) యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం  డి) కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రం

75. వరంగల్‌లో పుట్టి గోదావరి నదిలో కలుస్తున్న నది ఏది?

ఎ) శబరి  బి) సీలేరు  సి) కిన్నెరసాని  డి) ప్రాణహిత

76. తెలంగాణ భౌగోళికంగా ఎక్కువ శాతం కింది శిలలతో ఏర్పడి ఉంది?

ఎ) ఆర్కియన్ శిలలు  బి) కార్బోనిఫెరస్ శిలలు

సి) జూరాసిక్ శిలలు  డి) టెర్షియరీ శిలలు

**77.** తెలంగాణ రాష్ట్ర వైశాల్యం ఎంత?

ఎ) 1,10,077 చ.కి.మీ. బి) 1,11,077 చ.కి.మీ.

సి) 1,12,077 చ.కి.మీ. డి) 1,13,077 చ.కి.మీ.

**78.** తెలంగాణ రాష్ట్రానికి పశ్చిమ సరిహద్దున ఉన్న రాష్ట్రం ఏది?

ఎ) మహారాష్ట్ర బి) కర్ణాటక సి) ఛత్తీస్‌గఢ్ డి) ఒడిశా

**79.** హరితహారంలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఎన్ని మొక్కలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు?

ఎ) 30 లక్షలు బి) 40 లక్షలు సి) 35 లక్షలు డి) 45 లక్షలు

**80.** ప్రస్తుతం ఆక్రమణలకు గురైన రెండో ప్రపంచ యుద్ధ సమయంలో వినియోగంలో ఉన్న ఎయిర్‌పోర్ట్ ఏది?

ఎ) బేగంపేట ఎయిర్‌పోర్ట్ బి) ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు

సి) రామగుండం ఎయిర్‌పోర్ట్ డి) కరీంనగర్ ఎయిర్‌పోర్టు

**81.** మరాఠా పీష్వా మొదటి బాజీరావు ఎవరి కుమారుడు?

ఎ) బాలాజీ బాజీరావు బి) మాధవరావు సి) నారాయణరావు డి) బాలాజీ విశ్వనాథ్

**82.** భారతదేశంలో ఫ్రెంచివారి అతిపెద్ద స్థావరం?

ఎ) పాండిచ్చేరి బి) యానాం సి) మహే డి) కారైకాల్

**83.** మైసూరును పాలించిన ఒడయార్ వంశస్థులు ఎవరికి సామంతులు?

ఎ) మరాఠాలు బి) విజయనగర రాజులు సి) బహమనీ సుల్తానులు డి) గోల్కొండ నవాబులు

**84.** భారతదేశంలో సుప్రీంకోర్టు ఎప్పుడు ఏర్పాటైంది?

ఎ) 1793 బి) 1830 సి) 1841 డి) 1773

**85.** 'కుకా' ఉద్యమ స్థాపకుడు?

ఎ) సయ్యద్ అహ్మద్ బి) రామ్‌సింగ్ సి) భగత్ జవహర్‌మల్ డి) హజీ షరియతుల్లా

**86.** భారతదేశంలో మహిళల కోసం మొదటి విశ్వవిద్యాలయాన్ని స్థాపించిన వ్యక్తి?

ఎ) డి.కె.కార్వే బి) నందమూరి తారక రామారావు

సి) బేగం రుకైయ డి) జనరాజదాస్

**87.** 1930లో గురువాయూర్ సత్యాగ్రహాన్ని ప్రారంభించినవారు?

ఎ) నారాయణ గురు బి) కేలప్పన్

సి) పద్మనాభన్ పల్పు డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**88.** 'మనుస్మృతి' ప్రతులను తగులబెట్టినవారు?

ఎ) దయానంద సరస్వతి బి) వీరేశలింగం పంతులు

సి) ఇ.వి.రామస్వామి నాయకర్ డి) ఎవరూకాదు

**89.** భారతదేశంలో మహిళా ఉద్యమం ప్రారంభం కావడానికి ప్రధాన కారకురాలు?

ఎ) సరోజిని నాయుడు బి) అనిబిసెంట్ సి) రమాబాయి రనడే డి) హీరాబాయి టాటా

**90.** ఎక్కడ జరిగిన హిందూమహాసభ సమావేశానికి మదనమోహన్ మాలవీయ అధ్యక్షత వహించారు?

ఎ) బెల్గాం బి) అలహాబాదు సి) దిల్లీ డి) గయ

**91.** 'మరాఠా మాకియవెల్లి'గా పేరుగాంచిన వ్యక్తి ఎవరు?

ఎ) నానాఫడ్నవీస్ | బి) మహదాజీ సింధియా

సి) రఘునాథరావు | డి) యశ్వంత్ రావు హోల్కర్

**92.** ఫ్రెంచ్ ఈస్ట్ ఇండియా కంపెనీ స్థాపకుడు ఎవరు?

ఎ) డూప్లే | బి) డస్సీ | సి) కోల్బర్ట్ | డి) ఎవరూకాదు

**93.** బక్సార్ యుద్ధంలో బ్రిటిష్ సైన్యం ఎవరి ఆధ్వర్యంలో పోరాడింది?

ఎ) రాబర్ట్‌క్లైవ్ | బి) హాల్‌వెల్ | సి) హెక్టార్ మన్రో | డి) వన్సితరాజ్

**94.** బెంగాల్ ప్రెసిడెన్సీకి మొదటి ప్రధాన న్యాయమూర్తి ఎవరు?

ఎ) సర్ ఎలిజా ఇంపే | బి) మాల్కంమన్రో | సి) నార్త్‌బ్రూక్ | డి) విలియం పిట్

**95.** 'నానాసాహెబ్' అసలు పేరు?

ఎ) డోండు పంత్ | బి) జగన్నాథ్ పంత్

సి) విజయ భాస్కర్ పంత్ | డి) రమేష్ పంత్

**96.** కాకతీయుల కాలం నాటి సమాజంలోని వృత్తి సంఘాలకు ఏమని పేరు?

ఎ) నిగమాలు | బి) శ్రేణులు | సి) సమయాలు | డి) ఏదీకాదు

**97.** 11 అశ్వమేధ యాగాలు నిర్వహించినట్లుగా ప్రసిద్ధిగాంచిన పాలకుడు ఎవరు?

ఎ) గోవిందవర్మ | బి) రెండో మాధవ వర్మ

సి) రెండో విక్రమేంద్ర వర్మ | డి) నాలుగో మాధవ వర్మ

**98.** 'శతసహస్ర హాలక' బిరుదు గల పాలకుడు ఎవరు?

ఎ) వాశిష్ఠీపుత్ర శాంతమూలుడు | బి) వీరపురుషదత్తుడు

సి) ఎహూబల శాంతమూలుడు | డి) రుద్రపురుషదత్తుడు

**99.** కంచు గంటలు, పళ్లాలు, పాత్రలు, పూజా సామగ్రికి ప్రసిద్ధి గాంచిన ప్రాంతం?

ఎ) పానగల్లు | బి) ఇందూరు | సి) గోల్కొండ | డి) వరంగల్

**100.** కాకతీయుల కాలం నాటి ప్రధాన ఆలయాలేవి?

ఎ) ఏకేశ్వరాలయాలు | బి) త్రికూటేశ్వర ఆలయాలు

సి) ఏకేశ్వరాలయాలు, త్రికూటేశ్వర ఆలయాలు | డి) ఏదీకాదు

**101.** 'కాటిపడగోల్లు' అనే కళాకారుల చిత్రకళకు గల పేరేంటి?

ఎ) పటచిత్రం | బి) కళంకారి | సి) నిర్మల్ చిత్రకళ | డి) ఏదీకాదు

**102.** కంచర్ల గోపన్న రచనలను ఏమంటారు?

ఎ) కీర్తనలు | బి) తత్త్వాలు | సి) పదాలు | డి) సంకీర్తనలు

**103.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ చెట్టును రాష్ట్ర వృక్షంగా ప్రకటించింది?

ఎ) వేప | బి) రావి | సి) తంగేడు | డి) జమ్మి

**104.** తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన చాళుక్యుల కాలం నాటి శక్తి పీఠం ఏది?

ఎ) ఆలంపూర్ | బి) బాసర | సి) కొల్లాపూర్ | డి) ఏదీకాదు

**105.** తెలంగాణలో వెలువడిన తొలి కథా సంపుటి?

ఎ) మల్లికా గుచ్ఛం | బి) మాలతి గుచ్ఛం | సి) హృదయ శల్యం | డి) మొగలాయి కథలు

**106.** 'సోషల్ ఎక్స్‌క్లూజన్' పదాన్ని ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?

ఎ) 1970 | బి) 1971 | సి) 1972 | డి) 1973

**107.** కిందివాటిలో మనుధర్మశాస్త్రం ప్రకారం సామాజిక వెలి?

1) దూషించడం 2) జూదం 3) లైంగిక హింస 4) పందెం

ఎ) 1, 2, 3, 4 బి) 1, 2, 3 సి) 2, 3, 4 డి) 1, 2, 4

**108.** కిందివారిలో ఆర్థిక సామాజిక వెలికి సంబంధించనివారు-

ఎ) నిరుద్యోగులు బి) ఆస్తిపాస్తులు లేనివారు

సి) అప్పులు దొరకనివారు డి) వ్యాపారులు

**109.** కిందివారిలో రాజకీయ సామాజిక వెలికి గురైనవారు-

ఎ) స్త్రీలు, మైనార్టీ వర్గాలు బి) వలసదారులు

సి) మానవ హక్కులు కోల్పోయినవారు డి) పై అందరూ

**110.** సాంస్కృతీకరణను భారత్‌లో ప్రవేశపెట్టింది?

ఎ) మజుందార్ బి) వైజర్ సి) ఆగస్ట్‌కామ్ట్ డి) ఎమ్.ఎన్.శ్రీనివాస్

**111.** సాధారణంగా సముద్రాల్లో నూనె నిల్వలు కిందివాటిలో దేనికి పరిమితమై ఉంటాయి?

ఎ) మహాసముద్ర కందకాలకు బి) ఖండతీర వాలుకు

సి) ఖండతీర అంచుకు డి) మహాసముద్ర అగాధాలకు

**112.** 'ల్యాండ్ ఆఫ్ థౌజండ్ లేక్స్' అని ఏ దేశాన్ని పిలుస్తారు?

ఎ) ఇంగ్లండ్ బి) ఫిన్‌ల్యాండ్ సి) కెనడా డి) కొరియా

**113.** సౌర కుటుంబంలో అతిపెద్ద ఉపగ్రహం?

ఎ) టైటాన్ బి) గెనిమెడ్ సి) యురోపా డి) ట్రిటాన్

**114.** భూకంపం తీవ్రతకు గురైన భూమి ఉపరితల బిందువును ఏమంటారు?

ఎ) నాభి బిందువు బి) అధికేంద్రం సి) ప్రకంపన బిందువు డి) రిక్టర్ బిందువు

**115.** అమెరికాలోని ఫిలడెల్ఫియా దేనికి ప్రసిద్ధి?

ఎ) ఆటోమొబైల్స్ బి) పాడి పరిశ్రమ సి) మొబైల్ ఫోన్స్ డి) ఇనుము–ఉక్కు

**116.** ప్రపంచంలో జనసాంద్రత కింది ఏ ప్రాంతంలో ఎక్కువగా ఉంది?

ఎ) తూర్పు ఆసియా ప్రాంతం బి) దక్షిణ ఆసియా ప్రాంతం

సి) యుఎస్ఏలోని ఈశాన్య ప్రాంతం డి) ఆఫ్రికాలోని నైలునదీ ప్రాంతం

**117.** కుక్క గొడుగు శిలలు కింది ఏ క్రమక్షయం వల్ల ఏర్పడతాయి?

ఎ) నదీ క్రమక్షయం బి) సముద్ర క్రమక్షయం సి) పవన క్రమక్షయం డి) హిమనీనదాల క్రమక్షయం

**118.** కింది ఏ ప్రాంతంలో ఉష్ణోగ్రత విలోమానుపాతంలో ఉంటుంది?

ఎ) ఇరుకైన పర్వతలోయలు బి) సముద్రాలపై సి) పర్వతాలపై డి) మైదానాలపై

**119.** పాలరాయి కింది ఏ రకమైన శిల?

ఎ) అగ్నిశిల బి) అవక్షేపం సి) రూపాంతర శిల డి) ఏదీకాదు

**120.** అంతర్జాతీయ కాల ప్రామాణిక రేఖ లేదా 0° రేఖాంశం కింది ఏ దేశం గుండా పోదు?

ఎ) బ్రిటన్ బి) ఫ్రాన్స్ సి) స్పెయిన్ డి) జర్మనీ

**121.** కింది పటంలో దాగి ఉన్న అక్షరాలేవి?



ఎ) COSL

బి) BOET

సి) MCSL

డి) ICBN

**122.** ఒక నదికి ఏది తప్పనిసరి?

ఎ) చేపలు　బి) కలుపు మొక్కలు　సి) నౌకలు　డి) ఒడ్డు

**123.** 'MASQERADE' మాటలోని అక్షరాలతో కింది మాటల్లో దేన్ని రూపొందించలేము?

ఎ) SQUARE　బి) MOSQUE　సి) MADE　డి) MARE

**124.** A, B యొక్క సోదరుడు, B తన స్నేహితులతో ఈ విధంగా అన్నాడు. "నాకు ఎంతమంది సోదరులు ఉన్నారో అంతేమంది సోదరిలు ఉన్నారు". అయితే ఆ కుటుంబంలో ఎంతమంది సోదరులు, సోదరిలు ఉన్నారు?

ఎ) ఇద్దరు సోదరులు, ఇద్దరు సోదరిలు　బి) ఒక సోదరుడు, ఒక సోదరి

సి) ఒక సోదరుడు, ఇద్దరు సోదరిలు　డి) ఇద్దరు సోదరులు, ఒక సోదరి

**125.** కిందివాటిలో ప్రశ్నార్థకం ఉన్న చోట ఉండాల్సిన సంఖ్య ఏది?

4　18　?　100　180　240

ఎ) 32　బి) 36　సి) 48　డి) 40

**126.** G13T, I11R, L9O, ?

ఎ) P0K　బి) P5L　సి) P5J　డి) P7K

**127.** ఒక సంకేత భాషలో 'GO' ను 'FHNP' గా రాస్తే 'SUN' ను ఏవిధంగా రాస్తారు?

ఎ) RTTOMV　బి) RTTOVM　సి) RTTVOM　డి) RTTVMO

**128.** **ప్రవచనాలు**: ఎ) కొన్ని గాడిదలు ఏనుగులు

బి) కొన్ని ఏనుగులు పిల్లులు

**తీర్మానాలు**: 1) కొన్ని పిల్లులు గాడిదలు

2) కొన్ని గాడిదలు పిల్లులు

3) కొన్ని ఏనుగులు గాడిదలు

4) కొన్ని పిల్లులు ఏనుగులు

ఎ) 1, 2, 3, 4 సరైనవి　బి) 2, 3 మాత్రమే సరైనవి

సి) 3, 4 మాత్రమే సరైనవి　డి) ఏదీకాదు

**129.** **ప్రకటన**: చాలామంది పొగ తాగడం మానేసినవారు బరువు పెరిగారు.

**ఊహనలు**: I. ఒకవేళ పొగ తాగడం మానితే, బరువు పెరుగుతారు.

II. పొగ తాగడం మానకపోతే, బరువు పెరగరు.

ఎ) I మాత్రమే అనుసరిస్తుంది　బి) II మాత్రమే అనుసరిస్తుంది

సి) I, II అనుసరిస్తాయి　డి) I, II అనుసరించవు

**130.** ప్రకటన: ప్రైవేటు రంగాల్లో కూడా బలహీనవర్గాలవారికి ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలా?

**వాదనలు:** I. లేదు. ప్రైవేటు రంగంవారు దీన్ని అంగీకరించరు.

II. అవును. దీనివల్ల ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉపయోగకరంగా ఉంటుంది.

ఎ) I మాత్రమే సరైంది　　బి) II మాత్రమే సరైంది　　సి) I, II సరైనవి　　డి) I, II సరైనవికావు

**131.** A, B, C, D, E అనే అయిదుగురు ఉపాధ్యాయులు ఒకే పాఠశాలలో ఉన్నారు. వీరిలో A, B హిందీ, ఇంగ్లిష్ బోధిస్తారు. C, B ఇంగ్లిష్ , భూగోళశాస్త్రం బోధిస్తారు. D , A చరిత్ర, గణితం, హిందీ బోధిస్తారు. E , B చరిత్ర, ఫ్రెంచ్ బోధిస్తారు. అయితే వీరిలో ఎక్కువ సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయుడు ఎవరు?

ఎ) A　　బి) B　　సి) C　　డి) D

**132.**




ఎ) 39　　బి) 73　　సి) 37　　డి) 35

**(133 – 135):** కింది దత్తాంశం ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి.

| వివిధ బ్యాంకు రుణాల పంపిణీ (రూపాయలు కోట్లలో) | | | | | |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | సంవత్సరాలు | | | | |
| | **1995** | **1996** | **1997** | **1998** | **1999** |
| SBI | 20 | 25 | 35 | 40 | 90 |
| SBH | 15 | 18 | 26 | 40 | 82 |
| BOB | 22 | 30 | 28 | 38 | 74 |
| PNB | 25 | 29 | 34 | 44 | 93 |
| SBM | 17 | 24 | 36 | 41 | 89 |
| మొత్తం | **99** | **126** | **159** | **203** | **428** |

**133.** బ్యాంకులు పంపిణీ చేసిన 5 సంవత్సరాల మొత్తం రుణాల సగటుతో పోల్చుకుంటే ఏ సంవత్సరంలో పంపిణీ చేసిన రుణాల మొత్తం అత్యల్పంగా ఉంది?

ఎ) 1995　　బి) 1997　　సి) 1998　　డి) 1996

**134.** మొత్తం 5 సంవత్సరాల రుణాల పంపిణీలో ఏ బ్యాంకు అధిక మొత్తం పంపిణీ చేసింది?

ఎ) SBI　　బి) SBM　　సి) PNB　　డి) BOB

**135.** మొత్తం 5 సంవత్సరాల్లో 5 బ్యాంకులు ప్రకటించిన రుణాల సగటు ఏ సంవత్సరపు మొత్తంతో సమానంగా ఉంది?

ఎ) 1999　　బి) 1995　　సి) 1997　　డి) 1998

**136.** He said that he was very pleased ........ my work.

ఎ) Of　　బి) From　　సి) By　　డి) With

**137.** She is ........ vacation. She is in Italy now.

ఎ) In　　బి) On　　సి) By　　డి) From

**138.** Look ........ the flowers.

ఎ) In　　బి) On　　సి) Into　　డి) At

**139.** Compare your answers ........ your partner.

ఎ) To　　బి) By　　సి) From　　డి) With

**140.** I am tired ........ doing nothing all day

ఎ) Of　　బి) Off　　సి) By　　డి) To

**141.** The construction work falls ........ schedule because of a shortage of workers.

ఎ) On　　బి) Behind　　సి) Below　　డి) Above

**142.** Do you want to see ........ movie today?

ఎ) A　　బి) An　　సి) The　　డి) No article needed

**143.** ........ English language is very difficult.

ఎ) A　　బి) An　　సి) The　　డి) No article needed

**144.** 'Don't you know the way home?' I said to her. (change the speech)

ఎ) I asked her whether she did not know the way home.

బి) I asked her whether she don't know the way home.

సి) I asked her if she did not know the way home.

డి) I asked her whether she did not know the way for home.

**145.** 'Can you solve this problem?' he asked me. (change the speech)

ఎ) He asked me if I can solve that problem.

బి) He asked me if he can solve that problem.

సి) He asked me if I could solve that problem.

డి) He requested me if I could solve that problem.

**146.** Mom read the novel in one day. (change into passive voice)

ఎ) The novel was read by Mom in one day　　బి) The novel is read by Mom in one day

సి) The novel is read by Mom on one day　　డి) The novel is reading by Mom in one day

**147.** We are going to watch a movie tonight. (change into passive voice)

ఎ) A movie was going to watched by us tonight

బి) A movie was going to be watched at us tonight

సి) A movie is going to be watched by us tonight

డి) A movie is going to be watched by us previous night

**148.** ABSOLUTE ( same meaning)

ఎ) Division　　బి) Complete　　సి) Small　　డి) Half

**149.** AMENDING (opposite meaning)

ఎ) Alter　　బి) Ameliorate　　సి) Better　　డి) Debase

**150.** Kevin will come tonight, ........? (question tag)

ఎ) Will he　　బి) Won't he　　సి) Wouldn't he　　డి) Can he

# KEY

1-డి; 2-బి; 3-సి; 4-ఎ; 5-ఎ; 6-బి; 7-సి; 8-డి; 9-ఎ; 10-సి; 11-డి; 12-ఎ; 13-డి; 14-సి; 15-బి; 16-ఎ; 17-డి; 18-సి; 19-ఎ; 20-ఎ; 21-డి; 22-సి; 23-సి; 24-బి; 25-ఎ; 26-బి; 27-డి; 28-బి; 29-ఎ; 30-ఎ; 31-బి; 32-సి; 33-బి; 34-డి; 35-డి; 36-ఎ; 37-బి; 38-డి; 39-ఎ; 40-ఎ; 41-బి; 42-డి; 43-డి; 44-ఎ; 45-సి; 46-బి; 47-ఎ; 48-డి; 49-బి; 50-సి; 51-ఎ; 52-డి; 53-బి; 54-డి; 55-ఎ; 56-బి; 57-బి; 58-సి; 59-ఎ; 60-సి; 61-బి; 62-డి; 63-ఎ; 64-బి; 65-బి; 66-బి; 67-బి; 68-బి; 69-బి; 70-సి; 71-సి; 72-బి; 73-బి; 74-బి; 75-సి; 76-ఎ; 77-సి; 78-బి; 79-బి; 80-బి; 81-డి; 82-ఎ; 83-బి; 84-డి; 85-సి; 86-ఎ; 87-డి; 88-సి; 89-సి; 90-ఎ; 91-ఎ; 92-సి; 93-సి; 94-ఎ; 95-ఎ; 96-సి; 97-బి; 98-ఎ; 99-ఎ; 100-బి; 101-ఎ; 102-ఎ; 103-డి; 104-ఎ; 105-ఎ; 106-ఎ; 107-ఎ; 108-డి; 109-డి; 110-డి; 111-సి; 112-బి; 113-బి; 114-బి; 115-ఎ; 116-ఎ; 117-సి; 118-ఎ; 119-బి; 120-డి; 121-ఎ; 122-డి; 123-బి; 124-సి; 125-సి; 126-డి; 127-డి; 128-సి; 129-డి; 130-సి; 131-బి; 132-ఎ; 133-ఎ; 134-సి; 135-డి; 136-డి; 137-బి; 138-డి; 139-డి; 140-ఎ; 141-బి; 142-ఎ; 143-డి; 144-ఎ; 145-సి; 146-ఎ; 147-సి; 148-బి; 149-డి; 150-బి.